తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం

మర్పల్లి, సెప్టెంబర్ 17 : మండలంలోని రావులపల్లి గ్రామంలో సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహం సచివాలయం ఎదుట పెట్టడం శోచనీయమన్నారు.. సోనియాగాంధీ మెప్పు కోసం రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అంజయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ రవీందర్, నాయకులు పాల్గొన్నారు.


మర్పల్లి : రావులపల్లిలో తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

కోస్గి : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం కోస్గిలోని శివాజీ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉందన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం లేదా తెలంగాణలో ఎంతో మంది మేధావులు ఉన్నా వారి విగ్రహాలు పెట్టకుండా తెలంగాణకు ఏమీ సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడమేంటని ప్రశ్నించారు. తెలంగాణ తల్లిని అవమానిస్తే తెలంగాణ ఆత్మ గౌరవాన్ని అవమానించినట్టేనన్నారు. రాబోవు రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తీసివేసి గాంధీ భవన్‌కు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జనార్దన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి


కులకచర్ల : కామునిపల్లిలో సబ్సిడీ గ్యాస్ పత్రాలను అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శి సుమలత

తాండూరు రూరల్, సెప్టెంబర్ 17 : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కరణ్‌కోట గ్రామంలో మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సబ్సిడీ పత్రాలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల కోసం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ టిక్కెట్ ఇస్తున్నదని, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500లకే సబ్సిడీ కింద గ్యాస్ సిలిండర్ కూడా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పేదలకు అందేలా చూస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, మాజీ ఎంపీపీ శరణుబసప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్నప్ప ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ ధారా సింగ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగప్ప ఉన్నారు.

గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేత

కులకచర్ల : మండల పరిధిలోని కామునిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమలత గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేశారు. ప్రభుత్వం ద్వారా రూ.500లకు గ్యాస్ సబ్సిడీ వస్తున్న లబ్ధిదారులకు పత్రాలను అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు తమవంతుగా కృషిచేస్తున్నామ న్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెంకటేశ్, నాయకుడు బాల్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ అనిత, అంగన్‌వాడీ టీచర్ పండరీబాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

రిలే దీక్ష చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు, రైతులు

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 17 : షరతులు లేకుండా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, ఎస్‌బీఐలో సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బొంరాస్‌పేట ఎస్‌బీఐ ఎదుట రైతులు రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. దీక్షల్లో పాల్గొన్న సీపీఎం నాయకుడు బుస్స చంద్రయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్యానాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ చాలా మందికి జరగలేదని, బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నవారికి న్యాయం జరగడం లేదని విమర్శించారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బొంరాస్‌పేట ఎస్‌బీఐలో సిబ్బంది తక్కువగా ఉండడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సిబ్బందిని పెంచి ఖాతాదారుల ఇక్కట్లు తొలగించాలని వారు కోరారు. అనంతరం మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.

దుద్యాల తహసీల్దార్‌గా వెంకటేశ్ ప్రసాద్

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 17 : దుద్యాల మండల తహసీల్దార్‌గా వెంకటేశ్ ప్రసాద్ నియమితులయ్యారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన దానయ్య తాండూరు ఆర్డీవో కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీటీగా పని చేస్తున్న వెంకటేశ్ ప్రసాద్ పదోన్నతిపై దుద్యాల తహసీల్దార్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.

విద్యా సంస్థలను దుద్యాలలోనే ఏర్పాటు చేయాలి


కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న దుద్యాల అఖిలపక్ష నాయకులు

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 17 : దుద్యాల మండలం హకీంపేట గ్రామానికి ఇటీవల మంజూరు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటీఐ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను దుద్యాలలోనే ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు మంగళవారం కొడంగల్‌లో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఏ మండలంలో చూసినా ప్రభుత్వ కార్యాలయాలు మండల కేంద్రంలోనే ఉంటాయని, దుద్యాల మండలంలో మాత్రం మండల కేంద్రంలో కాకుండా పక్క గ్రామంలో ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే వాటిని అక్కడి నుంచి తరలించి దుద్యాలలో ఏర్పాటు చేయాలని.. లేకుంటే అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రెండు రోజుల్లో ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని కడా ప్రత్యేకాధికారి అఖిలపక్ష నాయకులకు తెలిపారు.

వినతిపత్రం ఇచ్చినవారిలో సీపీఎం నాయకుడు చంద్రయ్య, మాజీ సర్పంచ్ ఖాజా, మాజీ ఎంపీటీసీ ఎల్లప్ప, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, బీఆర్ఎస్ తాలుకా యూత్ అధ్యక్షుడు నరేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

బీటీ రోడ్లు నిర్మిస్తాం

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

బాకారంలో రోడ్డు పనులు ప్రారంభం

పూడూరు, సెప్టెంబర్ 17 : ప్రతి గ్రామపంచాయతీ, తండాలకు బీటీ రోడ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పూడూరు మండలం బాకాపూర్ గ్రామంలో రూ.కోటీ5లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. అనంతరం చన్గోముల్, పెద్ద ఉమ్మెంతాల్ గ్రామాల్లోని వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ సౌకర్యంతోపాటు రైతు రుణమాఫీ చేస్తున్నదని తెలిపారు. రుణమాఫీ కాని రైతుల పూర్తి వివరాలు వ్యవసాయాధికారులు సేకరిస్తున్నారని తెలిపారు. రుణ మాఫీ అయిన రైతులకు వెంటనే రుణాలు అందేలా సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని తెలిపారు. పాత బకాయిలను వన్‌టైం సెటిల్‌మెంట్‌తో రైతులకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పూడూరు మండలం బాకాపూర్ గ్రామానికి సరైన రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బీటీ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో భూములు పోతున్న రైతులకు మరోచోట భూమితోపాటు ఇండ్ల నిర్మాణానికై స్థలాలు కేటాయిస్తామన్నారు. వచ్చే నెలలో దామగుండం ఫారెస్ట్‌లో నేవీ రాడార్ స్టేషన్ కేంద్రం నిర్మాణ పనులను సీఎం రేవంత్‌రెడ్డి, శాఖ అధికారులచే ప్రారంభించనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆనందం, సొసైటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, బాకాపూర్ మాజీ సర్పంచ్ శివయ్య ఉన్నారు.

బైకు పైనుంచి పడి యువకుడు మృతి

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 17 : బైకు పైనుంచి కిందపడి ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మంగళవారం బొంరాస్‌పేట సమీపంలో జరిగింది. ఎస్సై అబ్దుల్ రవూఫ్ కథనం ప్రకారం.. పరిగి మండలం ఇబ్రహీంపూర్‌తండాకు చెందిన మధునాయక్(20) మంగళవారం మధ్యాహ్నం బొంరాస్‌పేట నుంచి బురాన్‌పూర్‌కు బైకుపై వెళ్తున్నాడు. బొంరాస్‌పేట గ్రామానికి సమీపంలో పుట్టబావి వద్ద రోడ్డు మలుపులో బైకు అదుపు తప్పి కిందపడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని కొడంగల్ దవాఖానాకు తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందాడని తెలిపారు. మృతుడి తండ్రి హన్మ్యానాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆగివున్న లారీని ఢీకొట్టిన బైక్

వ్యక్తి మృతి

పరిగి, సెప్టెంబర్ 17 : ఆగివున్న లారీని బైక్ ఢీకొనడంతో బైక్ నడిపిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్‌చెరువు సమీపలలో మంగళవారం జరిగింది. ఎస్ఐ సంతోష్‌కుమార్ కథనం ప్రకారం.. కర్ణాటక రాష్ట్రంలోని సేడెం తాలూకా కాణగడ్డ గ్రామానికి చెందిన చాకలి సునీత, రాజు ముగ్గురు పిల్లలతో కలిసి మొయినాబాద్‌లో నివాసముంటూ లేబర్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో రాజు గుర్మిట్కల్‌లో బైక్ ఫైనాన్స్ డబ్బులు చెల్లించేందుకు వెళ్లాడు. డబ్బులు చెల్లించిన తర్వాత మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో మోటార్‌సైకిల్‌పై తిరుగు ప్రయాణమయ్యాడు. 2.45 గంటల ప్రాంతంలో గడిసింగాపూర్ సమీపంలోని చింతల్‌చెరువు వద్ద ఆగివున్న లారీని బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయాలపాలైన రాజు అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాండూరు : క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో జాతీయ జెండాను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది ఆవిష్కరించారు. జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి వందనం చేశారు. పలు చోట్ల మొక్కలు నాటారు. తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, పరిగి క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు.

- వికారాబాద్ జిల్లా న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

పరిగి : క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు

యాచకుడు మృతి

పరిగి, సెప్టెంబర్ 17 : లారీ ఢీకొని యాచకుడు మృతిచెందిన సంఘటన పరిగిలో మంగళవారం ఉదయం జరిగింది. పట్టణంలోని తెలంగాణ అమరవీరుల చౌరస్తాలో రోడ్డు దాటుతున్న యాచకుడిని లారీ ఢీకొట్టింది. దీంతో వృద్ధుడు అక్కడికక్కడే మృతిచెందాడు. వృద్ధుడు లారీ టైర్ల కింద పడడంతో శరీరం నుజ్జునుజ్జయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పరిగి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

పరిగి : ధర్మశాల వినాయకుడికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

ధారూరు : కెరెల్లి గ్రామంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సబితానంద్ తదితరులు

నిమజ్జనం.. శోభాయమానం

బొంరాస్‌పేట : నిమజ్జనం ఊరేగింపులో యువకుల నృత్యాలు

దోమ : శివాలయ గణేశ్ లడ్డూను దక్కించుకున్న శివభాస్కర్‌రెడ్డి

గణనాథుడికి ఘనంగా పూజలు, వీడ్కోలు

వికారాబాద్ జిల్లావ్యాప్తంగా వినాయక నిమజ్జనాల సందర్భంగా పలు చోట్ల గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించి వీడ్కోలు పలికారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పది రోజులపాటు వినాయకులను భక్తిశ్రద్ధలతో పూజించిన ప్రజలు, యువకులు మండపాల్లో లడ్డూలను, కలశాలను, వస్త్రాలను వేలం వేశారు. బ్యాండ్ మేళాలు, మేళతాళాలు, కాషాయజెండాల రెపరెపలు, యువకుల వేషధారణలు, యువత, మహిళలు, చిన్నారుల నృత్యాలు, భక్తుల కోలాటాలు, భజనలతో గణేశ్ నిమజ్జనం శోభాయమానంగా సాగింది. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా గణనాథుల ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం సమీప చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పూజల్లో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దోమలోని శివాలయంలో గణేశ్ మూడు లడ్డూలను వేలం వేయగా శశికాంత్‌రెడ్డి రూ.11,600 లకు, సి.శివభాస్కర్‌రెడ్డి రూ.10,500లకు, శ్రవణ్‌కుమార్‌రెడ్డి రూ.5,100కు దక్కించుకున్నారు. పరిగి పట్టణం అయ్యప్ప కాలనీలోని అయ్యప్ప ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి పెద్ద లడ్డూను పాత్లావత్ గట్యానాయక్ రూ.1,78,000 లకు, చిన్న లడ్డూను స్వాతి శ్రీనివాస్ రూ.1,33,000లకు, వేంకటేశ్వరస్వామి ఆలయంలోని లడ్డూను మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య రూ.1,25,000లకు వేలంపాటలో దక్కించుకున్నారు.

- వికారాబాద్ జిల్లా న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

మర్పల్లి : పంచలింగాల్‌లో వినాయక ఊరేగింపులో మహిళల ఆటపాటలు

కొడంగల్ : ఊరేగింపులో మహిళల ఆటపాటలు

పరిగి : లడ్డూతో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య

ప్రతిభ చాటిన విద్యార్థులు

కొడంగల్, సెప్టెంబర్ 17 : తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన దేశభక్తి గీతాల పోటీల్లో మండల పరిధిలోని హుస్సేన్‌పూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు క్రాంతికుమార్ మాట్లాడుతూ.. 78వ స్వాతంత్ర్యత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు దేశభక్తి గీతాల పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. ఇందుకుగాను ప్రతిభ కనబరిచిన లక్ష్మి, శిరీష, అక్షయ, నవ్యశ్రీ, రాధిక, హంసిక, అవంతిక, వైష్ణవిలకు ప్రశంసాపత్రంతో పాటు జాతీయ జెండా బ్యాడ్జీలను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

దొంగకు జైలుశిక్ష

పరిగి, సెప్టెంబర్ 17 : దొంగతనానికి పాల్పడిన వ్యక్తికి 8 నెలల 4 రోజులు జైలుశిక్ష విధిస్తూ పరిగి జూనియర్ సివిల్ జడ్జి నాగులశిల్ప తీర్పు చెప్పారు. పరిగి పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో నివాసముండే పంచాయతీ కార్యదర్శి మడుపతి చంద్రశేఖర్ ఇంట్లో 2023 అక్టోబర్1న దొంగతనం జరిగింది. చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేశారు. రూ.3,07,400 నగదు, 6 తులాల 3గ్రా. బంగారు ఆభరణాలు దొంగిలించబడ్డాయి. కేసు నమోదు చేసిన పోలీసులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నరసరావుపేటకు చెందిన దాసరి మాస్ విజయ్ దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. నేరం నిరూపణ కావడంతో దొంగతనానికి పాల్పడిన దాసరి మాస్ విజయ్‌కు 8 నెలల 4 రోజులు జైలు శిక్ష విధిస్తూ సివిల్ జడ్జి తీర్పు చెప్పారని పరిగి ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

కులకచర్ల : యజ్ఞంలో పాల్గొన్న విశ్వకర్మ సంఘం సభ్యులు

బొంరాస్‌పేట : విశ్వకర్మ జయంతిలో పాల్గొన్న సభ్యులు

కొడంగల్ : మహదేవుని ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుక

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 17 : విశ్వకర్మ జయంతిని మంగళవారం మండలంలోని తుంకిమెట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో హోమం, పూజలు నిర్వహించారు.

కొడంగల్ : విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని విశ్వకర్మలు స్థానిక మహదేవుని ఆలయ ప్రాంగణంలో స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా నైవేద్యాలతో పాటు మంగళహారతులు అందించారు.

కులకచర్ల : మండల పరిధిలోని కాళికాదేవి ఆలయం వద్ద విశ్వకర్మ భగవాన్ యజ్ఞం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి, కాళికాదేవి, వీరబ్రహ్మేంద్రస్వామి పూజలు, పతాకావిష్కరణ కార్యక్రమాన్ని విశ్వకర్మ రమేశాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విశ్వకర్మభగవాన్ యజ్ఞం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పరామర్శ

దోమ, సెప్టెంబర్ 17 : దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈడిగి సత్యనారాయణగౌడ్ మాతృమూర్తి ఈడిగి నర్సమ్మ అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్నీ గమనించగలరు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆలంపల్లి రోడ్ శాఖ-21830, వికారాబాద్, రంగారెడ్డి జిల్లా.
స్వాధీనతా ప్రకటన (లాంఛన ప్రాయం) ''చట్టపరమైన వారసులు''.
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)
దిగువ సంతకందారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆలంపల్లి శాఖ, రంగారెడ్డి జిల్లా అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (2002 యొక్క ఆర్డినెన్స్-3) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత: స్వర్గీయ కోనాపురం జంగయ్య, తండ్రి: శివయ్య చనిపోయాడు, ''చట్టపరమైన వారసులు''.
టు,
1. శ్రీమతి కోనాపురం సువర్ణ, భర్త: స్వర్గీయ కోనాపురం జంగయ్య, ఇం.నెం. 4-3-29, బ్యాక్ క్వార్టర్స్, అనంతగిరి రోడ్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లా-501 101. 2. కోనాపురం కీర్తి, తండ్రి: స్వర్గీయ కోనాపురం జంగయ్య, 3. కోనాపురం రాజ్‌కుమార్, తండ్రి: స్వర్గీయ కోనాపురం జంగయ్య, ఇం.నెం. 4-3-29, బ్యాక్ క్వార్టర్స్, అనంతగిరి రోడ్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లా-501 101, 4. కోనాపురం శశాంక్, తండ్రి: స్వర్గీయ కోనాపురం జంగయ్య, 2, 3 & 4 చిరునామా: 4-3-29, బ్యాక్ క్వార్టర్స్, అనంతగిరి రోడ్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లా-501 101, **అకౌంట్ నెం. 62436049508** వారికి 22-05-2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 21-05-2024 నాటికి **రూ. 7,48,721/- (ఏడు లక్షల నలభై ఎనిమిది వేల ఏడు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే)** + వడ్డీ + వర్తించేచోట ఇతర అనుషంగిక ఖర్చులు + ఛార్జీలు కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతున్నారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు ఆర్డినెన్స్ యొక్క సెక్షన్ 13(4) క్రింద ఆతను/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని 11-09-2024న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు 11-09-2024 నాటికి **రూ. 8,66,409/- (ఎనిమిది లక్షల అరవై ఆరు వేల నాలుగు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే)** + వడ్డీ + వర్తించేచోట ఇతర అనుషంగిక ఖర్చులు మొత్తం కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆలంపల్లి శాఖ, రంగారెడ్డి జిల్లా యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.
చరాస్తి & స్థిరాస్తి వివరణ
సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5025/2008, తేది: 04-10-2008 ప్రకారం శ్రీ కోనాపురం జంగయ్య, తండ్రి: శివయ్యకు చెందిన సబ్-రిజిస్ట్రార్ వికారాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రేషన్ రంగారెడ్డి యొక్క అధికార పర